

# పుస్తక పరిచయం




**కొన్ని** అంశాల గురించి ఎంత మాట్లాడుకున్నా చెప్పుకోవాల్సింది ఇంకా ఉంటుంది. కొంతమంది వ్యక్తుల గురించి ఎన్ని పుస్తకాలు వచ్చినా వ్రాయల్సింది ఎంతో ఉంటుంది. మహానటి సావిత్రి ఆ కోవకు చెందిన నటీమణి. బహుశా తెలుగు చిత్రసీమలో సావిత్రిగారి గురించి వచ్చినన్ని పుస్తకాలు ఇంకే నటీమణి గురించి రాలేదని ఖచ్చితంగా చెప్పుకోవచ్చు. అలాంటిదే ఈ మహానటి సావిత్రి పుస్తకం. సంకలనకర్త డా.వెల్చాల కొండలరావు. ఈ పుస్తకం గురించి చివరి అట్టమీద వ్రాసిన వాక్యాలు: మీ చేతుల్లో ఉన్నది వట్టి పుస్తకం కాదు. తెలుగు వారి కళాత్మక ఆలోచనలు, ఆనందాలు, స్వప్నాలనుంచి ఎన్నటికీ తెరమరుగు కాని మహనటి సావిత్రి జీవన తరంగాలపై తేలియాడే రమ్యాక్షఱ సుగంధమాలిక! తెలుగువారి అభిమాన అత్యద్భుత నటి సావిత్రిపై ప్రత్యేక ప్రచురణ. ఇందులో సావిత్రిగారి పై 50 మంది ప్రముఖులు వ్రాసిన వ్యాసాలు ఉన్నాయి. ఈవ్యాసాలను ఆత్మ కథాత్మక చిత్రాలు, అద్దమంటి మనసు సావిత్రీయం, ఓహో! బస్తీ దొరసాని! - వెండితెర కథనం , ఈనాటి ఈ బంధమేనాటిదో - ప్రతిస్పందనం, నా పాట మాట నీ నోట, అక్షరాల్లో అభినేత్రి - సమీక్షణం అనే ఆరు విభాగాలుగా అందించారు. తనికెళ్ళ భరణి, సింగీతం శ్రీనివాసరావు, షావుకారు జానకి, గుమ్మడి లాంటి వారువ్రాసిన వ్యాసాలు ఈ పుస్తకానికి అదనపు అందాలని తెచ్చిపెట్టాయి. సావిత్రి అభిమానులకి విందు భోజనం లాంటిది ఈ పుస్తకం. ★★★

**Publishers**

**Sister Nivedita Publications**
**11-4-654/2 Red Hills, Lakdi Ka Pool**
**HYDERABAD – 500 004**
**Phone: 040-23396358**



# పుస్తక పరిచయం




భారతీయ సంస్కృతీ విలువలను పరిరక్షించడానికి ఒక సాధారణ ఉద్యోగి చేసిన కృషికి అక్షరరూపమే 'నేను భారతీయుడిని' అనే ఈ పుస్తకం. ప్రముఖ పురావస్తు శాస్త్రవేత్త, పద్మశ్రీ పురస్కార గ్రహీత డా.కె.కె.మొహమ్మద్. ఆయన విద్య, ఉద్యోగ ప్రస్థానంలో ఎదుర్కొన్న అనేక సమస్యలను, వాటిని ధైర్యంగా ఎదుర్కొని ముందుకు సాగిన తీరును ఈ ఆత్మకథలో వివరించారు. 1988లో కేంద్ర పురావస్తు శాఖలో ఉద్యోగిగా సేవలు ప్రారంభించిన నాటినుండి 2012లో పదవీ విరమణ చేసేవరకూ తన పరిధిలో ఉన్న శిథిల దేవాలయాలను, చర్చిలు, మసీదులు, బౌద్ధ, జైన క్షేత్రాలను, తాజ్ మహల్ తదితర జాతీయ సాంస్కృతిక వారసత్వ సంపదను పునరిద్ధరించి, పునర్నిర్మాణం చేపట్టారు. భారతదేశ ఔన్నత్యాన్ని, సంస్కృతి వారసత్వ సంపద గురించి భావితరాలు తెలుసుకునేలా ప్రోత్సహించడానికి ఈ పుస్తకం ఎంతో సహాయం చేస్తుంది. ★★★

**సాహిత్య కలశం**

607, ది లాండ్ మార్క్ , కాప్రా,

హైదరాబాద్ - 500 062

ఫోన్: 98850 74764

ఈ శీర్షికలో తమ పుస్తక పరిచయాలు ప్రచురింపబడాలనుకునే వారు, తమ పుస్తకాలు ఒక్కొక్క కాపీని క్రింది ఎడ్రసుకి మెయిల్ చెయ్యవలసిందిగా 'కౌముది' విజ్ఞప్తి చేస్తోంది.

**Editor,**
**KOUMUDI (Web Monthly)**
**4251 - Escudo Ct**
**Dublin - CA 94568, USA**